ఆదిలాబాద్-మంచిర్యాల
నేటి దినపత్రిక
# సూర్య
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
సోమవారం, 27 నవంబర్ 2023 4 పేజీలు

## కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు
# విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్



2లో

## పోస్టల్ బ్యాలెట్
# వినియోగించుకున్న జర్నలిస్టులు

**ఆదిలాబాదు,నవంబర్26,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టులు ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో సీనియర్ ఫ్రీలాన్స్ (ఇండిపెండెంట్) జర్నలిస్టులు ఫిరోజ్ ఖాన్, శ్రీకాంత్ పార్కే, సాక్షి విలేకరి సుధాకర్ ఉన్నారు. కాగా, జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ కు అనుమతి ఇవ్వడం ఇదే తొలిసారి. పోలింగ్ రోజు ఎన్నికల వార్తల సేకరణలో ఉండే జర్నలిస్టులకు ఎలక్షన్ కమిషన్ ఈ అవకాశాన్ని కల్పించింది. ఇప్పటివరకు ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది, సర్వీసు ఓటర్లు(సాయుధ బలగాలు), ప్రవాస ఓటర్లకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశముండేది. అయితే ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 60(సీ) కింద అత్యవసర రంగాల్లో సేవలందిస్తున్న వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. దీంతో ఉద్యోగ స్వభావం రీత్యా ఓటు హక్కు ఉన్న ప్రాంతానికి దూరంగా ఉండే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు కలిగింది. జర్నలిస్టులతో పాటు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, అత్యవసర సేవల విభాగాల ఉద్యోగులు సైతం పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారు.



# మీడియా ప్రతినిధులు
## ఎన్నికల నియమావళిని పాటించాలి

–జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల,నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్:**



సార్వత్రిక ఎన్నికలు-2023లో భాగంగా ఈ నెల 30వ తేదీన పోలింగ్ అనంతరం డిసెంబర్ 3వ తేదీన జరుగనున్న కౌంటింగ్ నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ రోజున ఓటింగ్ ప్రక్రియ ముగిసే 48 గంటల ముందు నుండి అమలవుతున్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని, పోలింగ్ ప్రాంతంలో 48 గంటలలో ఎన్నికల పోల్ ముగిసే వ్యవధిలో ప్రచార, ప్రసార సాధనాలలో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశాలన్నింటినీ నిషేధించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోటీలో ఉన్న అభ్యర్థులకు వివరించాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పోలీసుల తనిఖీల్లో భారీగా మద్యం పట్టివేత

**మందమర్రి టౌన్, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులు చేస్తున్న విస్తృత తనిఖీల్లో భాగంగా పట్టణంలో భారీగా మద్యం పట్టుబడ్డాయి. ఈ నేపథ్యంలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం పట్టణ అదనపు ఎస్ఐ హరిశేఖర్ తన సిబ్బందితో కలిసి దొరల బంగ్లా ఏరియాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రామకృష్ణాపూర్ మల్లికార్జున్ నగర్ కు చెందిన సందీప్ కుమార్ సింగ్ కారులో అక్రమంగా మద్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకొని అతని వద్ద నుండి 1,36,630 రూపాయలు విలువగల భారతీయ నిర్మిత విదేశీ మద్యం 690 క్వార్టర్ బాటిల్స్ ను, కారును సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై పి. చంద్రకుమార్ తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**భైంసా,నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**



భైంసా మండలంలోని దేగాం గ్రామంలో గల జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజున 74 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ మాట్లాడుతూ రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అధ్యక్షతన 8 మంది ముసాయిదా కమిటీ సభ్యులతో లిఖించబడిందని అన్నారు. అంతేకాకుండా ప్రపంచంలోని అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం మనదేనని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో, ఆటపాటలతో అలరించారు.

సూర్య

సోమవారం,27 నవంబర్ 2023

## కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు

# విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్26,సూర్య మేజర్ న్యూస్:**

శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు-2023లో భాగంగా ఈ నెల 30వ తేదీన పోలింగ్ అనంతరం డిసెంబర్ 3వ తేదీన చేపట్టనున్న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణలో కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు, సహాయకులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో 003- బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా





అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,004- మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములు, 002- చెన్నూర్ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.రమేష్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతిలతో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు, సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల డిసెంబర్ 2వ తేదీన నిర్వహించనున్న 2వ విడత శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ సంబంధిత అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని, కౌంటింగ్ కేంద్రంలో లెక్కింపు విధానం, టేబుళ్లు, ఇతర ఏర్పాట్లపై శిక్షణ అనంతరం అదే రోజున గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కొరకు నిర్ణయించిన సమయానికి ముందుగా అక్కడకు చేరుకొని సిద్ధంగా ఉండాలని, కౌంటింగ్కు అవసరమైన ఏర్పాట్లు, బ్యాలట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను ముందుగా పరిశీలించుకోవాలని, సక్రమంగా లేనట్లయితే ఏర్పాటు చేసుకునేందుకు అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా పేపర్ సీల్స్, పేపర్లు ఇతరత్రా అన్ని పరిశీలించుకోవాలని, కౌంటింగ్ నిర్వహించేప్పుడు అధికారులతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలచే నియమించబడిన ఏజెంట్లకు కనిపించే విధంగా పూర్తి పారదర్శకంగా లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. వివరాలు నమోదు చేసే సమయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని, ఈ క్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఏదైనా పొరపాటు వచ్చినట్లయితే తిరిగి లెక్కింపు జరుగుతుందని, ఈ అవకాశం లేకుండా జాగ్రత్తగా లెక్కింపు చేయాలని తెలిపారు. ఫారం-17సి పార్ట్-2, ఈ.టి. పి.బి.ఎస్., 130, 13బి ఫారములు, పోస్టల్ బ్యాలెట్ ఫారములను పరిశీలించాలని, ఈ.వి.ఎం. నిర్వహణలో సమస్యలుతలెత్తితే వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస విసిష్టత

### ...నేడే కార్తీక పౌర్ణమి



**నిర్మల్ టౌన్ ,నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

పూజలు, దానాలు చేయడం వలన ఎన్నో ఫలాలు పొందుతామని ప్రత్యేకంగా ఆయురారోగ్యాలు మెరుగుపడతాయని మరియు సుఖవంతమైన జీవితాన్ని గడుపవచ్చని పాఠశాల నిర్వాహకులు స్థానిక ఆదర్శ్ నగర్లోని అల్ఫోర్స్ -టెక్నో స్కూల్లో పండుగ వాతావరణం తలపించే విధంగా ముందస్తు కార్తీకపౌర్ణమి ఉత్సవాలను "అల్ఫోర్స్ కార్తీక మాసోత్సవ్" పేరుతో ఏర్పాటుచేసినటువంటి వేడుకలను సంప్రదాయబద్ధంగా వేదమంత్రోత్సారణల మధ్య జ్యోతిప్రజ్వలన చేసి శివకేశవుల చిత్రపటానికి పూలమాల వేసి పూజను ఆచరించి విద్యార్థులకు కార్తీక మాస విశిష్టతను తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ కార్తీకమాసంలో అనేక పూజాది కార్యక్రమాలను సంబరంగా నిర్వహించడం జరుగుతుందని మరియు చాలామంది కార్తీక మాసంలో వివిధ రకాలుగా దానాలను చేస్తారని తద్వారా వారు ఆనందమైన జీవితాన్ని గడుపుతారని పలు పురాణాల ద్వారా స్పష్టంగా తెలుస్తున్నదని చెప్పారు. మాసాలలో కార్తీకమాసం శివునికి అత్యంత ప్రీతికరమైనదని మరియు శక్తివంతమైనదని చెప్పారు. కార్తీకమాసంలో చాలా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని మరియు పాపాల నుండి విముక్తి పొందడానికై ప్రాతకాల సమయాన నది తీరాన ఉన్నటువంటి దేవాలయాలను నదిస్నానం చేసి సందర్శించి దీపదానాలు చేస్తారని.. తెలుపుతూ ప్రతి వ్యక్తి కూడా కార్తీక మాసం యొక్క విశిష్టతను తప్పని సరిగా తెలుసుకోవాలని తెలిపారు.వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు కార్తీక శోభ తలపించేవిధంగా నృత్యాలను చేశారు. ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించిన "కార్తీక మాస మహత్యం" నాటిక ఆద్యంతం ఆకట్టుకున్నది. మరికొందరు విద్యార్థులు కార్తీకమాసం విశిష్టతను తెలిపేవిధంగా చేసినటువంటి దీపదానం, వనభోజనాలు, సత్యనారాయణస్వామి వ్రతం, లక్ష్మీపూజ కార్యక్రమాలు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి.సుమారు 20 మంది విద్యార్థులు పార్వతీ-పరమేశ్వరుల వేషధారణలో విచ్చేసారని మరియు 100 మందికి పైగా విద్యార్థులు సాంప్రదాయదుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో నిర్వహించినటువంటి కార్తీక మహోత్సవానికి మరింత వన్నె తెచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నా 20 యేండ్ల రాజకీయ జీవితంలో ఏ మచ్చ లేదు

### - ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్రావు

**అదిలాబాదు, బ్యూరో, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొనాలని తానెప్పుడు కోరుకుంటానని, నా ఇరవై యేండ్ల రాజకీయ జీవితంలో ఏ మచ్చ లేదని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్రావు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్లోని కాప్రాలో ఆయన భూ కబ్జాలకు పాల్పడితే అక్కడి బాధితులు వచ్చి ఆయనకు వ్యతిరేకంగా ఇక్కడ ప్రచారం చేస్తే వారిని మేమే ఇక్కడికి రప్పించి ప్రచారం చేపించామని ఆరోపించడంలో ఏమైనా అర్ధముందా అని ప్రశ్నించారు. ఆయన వల్ల బాధింపబడ్డ వాళ్లు ప్రచారం చేస్తే తమకేం సంబంధమని అన్నారు. తన 20 యేండ్ల రాజకీయ జీవితంలో ఏ మచ్చ లేదని, ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఎవరిని మోసం చేయలేదని, అల్లర్లు సృష్టించేది మేము కాదని, కేవలం అల్లర్లు



సృష్టించేది మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వేనని ఆరోపించారు. ఈ విషయం నియోజకవర్గంలోని ప్రజలందరికి తెలుసని అన్నారు. తాను చెసిన అభివృద్ధి వారికి కనిపించదని, పట్టణంతో పాటు నియోజకవర్గం మొత్తంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. పవిత్రమైన గోదావరి నది ఒడ్డున స్మశానవాటికను నిర్మించాలని చూస్తుంటే దానికి కూడా అడ్డుపడుతున్నారని అన్నారు. గెలుపు, ఓటములు ప్రజలే నిర్ణయిస్తారని, ఆయన తాను 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందుతానని ప్రగల్భాలు పలుకుతున్నాడని, తానెప్పుడు అలా చెప్పుకోలేదని, ప్రజల ఆశీర్వాదం తనకెప్పుడు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే తనను మళ్లీ గెలిపిస్తాయని, రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, పట్టణ మహిళా అధ్యక్షురాలు గరిగంటి సరోజ, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేష్, మహిళ నాయకురాలు అత్తి సరోజ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి గెలుపు కోసం

# చిన్ననాటి స్నేహితుల ఆరాటం



**మందమర్రి టౌన్, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**
ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న తన చిన్ననాటి స్నేహితుడైన దాసారపు శ్రీనివాస్ గెలుపు కోసం ఆరట పడుతూ పదోవ తరగతి మిత్రులు అందరూ ఏకమై భారీ వాహన ర్యాలీ నిర్వహించి ప్రచారం చేపట్టారు. మందమర్రి స్థానిక జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో తనతో చదువుకున్న 1990- 91వ బ్యాచ్ విద్యార్థులతో కలిసి తన



చిన్ననాటి స్నేహితుడైన చెన్నూరు నియోజకవర్గం బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసారపు శ్రీనివాస్ గెలుపు కొరకు మిత్రులు అందరూ కలిసి ఆదివారం మందమర్రి పాత బస్టాండ్ నుండి మొదలైన ర్యాలీ ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి, యాపల్ మందమర్రి మార్కెట్ మీదుగా పాలచెట్టు, మంజునాథ గార్డెన్ వరకు వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ అభ్యర్థి దాసరపు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికేతరులైనటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమన్ స్థానికేతరులు వారిని గెలిపిస్తే ఇక్కడ కేవలం పీఏల పాలన మాత్రమే ఉంటుందని, నేను ఇక్కడి బిడ్డగా ఇక్కడి ప్రజలకు సేవ చేసుకుంటానని అన్నారు. స్థానికుడైన నాకు ఇక్కడి సమస్యలు నాకు తెలిసినంత గా స్థానికేతులైనటువంటి అభ్యర్థులకు ఇక్కడి సమస్యలు ఏమీ తెలియవు కాబట్టి స్థానికుడైన నన్ను గెలిపిస్తే మీకు సేవ చేసుకొని ఈ గడ్డ రుణం తీర్చుకుంటానని అన్నారు. నన్ను గెలిపించినట్లయితే ఈ ప్రాంతంలో ముందుగా ఉపాధి లేనివారికి మన దగ్గర ఉన్నటువంటి లెదర్ ఫ్యాక్టరీని ప్రారంభించి స్థానికులకు ఉద్యోగ అవకాశ కల్పిస్తానని అన్నారు. అదేవిధంగా నేను నా భార్య ఒక డాక్టర్ వృత్తిలో ఉంటూ ప్రజలకు ఎన్నో సేవలు చేశామని, ఇక ముందు కూడా ఎన్నో సేవలు చేస్తామని, చెన్నూరు ప్రజలు ఆలోచించి స్థానికుడికే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బాసర ట్రిపుల్ ఐటీ లో విద్యార్థి ఆత్మహత్య

**బాసర,,నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**
బాసర మండల కేంద్రంలోని ట్రిపుల్ఐటీలో ఈఈఈ మొదటి సంవత్సరం చదువుతున్న రామతి ప్రవీణ్ (18)నే విద్యార్థి ఆదివారం ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.విద్యార్థి హాస్టల్ గది పక్కన ఉన్న గదిలో ఉరి వేసుకోవడం జరిగింది.విద్యార్థిది నాగుల్ కర్నూల్ జిల్లావాసిగా గుర్తించారు.అనంతరం మృతదేహాన్ని భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.



# నిర్మల్ జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం






**సోన్, సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ ఆదర్శనగర్ లో గల వశిష్ట ఇంపల్స్ ఈ టెక్నో స్కూల్ లో నిర్మల్ జిల్లా ట్రస్మా సంఘం ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, ట్రస్మ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, ప్రముఖ పిల్లల సైకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ జోత్స్న రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్కూల్స్ లకు కల్పిస్తున్న సేవలు గుర్తుచేసారు.అలాగే నిర్మల్ జిల్లాలో ట్రస్మ భవనంను మంజూరు చేశామని అలాగే మరలా ప్రభుత్వం ఏర్పడగానే ప్రైవేట్ స్కూల్ టీచర్లకు, ప్రైవేట్ స్కూల్ల యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్‌రావు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ, ప్రైవేట్ టీచర్ల సమస్యలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో కూడా ప్రైవేట్ స్కూల్ల యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరారు.డాక్టర్ జోత్స్న రావు ప్రైవేట్ టీచర్లకు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు.ఈ కార్యకారమానికి అధ్యక్షత వహించిన ట్రస్మ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మంత్రి కి, రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రావులకు అలాగే సమావేశాన్ని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు .ఈ కార్యక్రమాంలో అల్లోళ్ల దివ్య రెడ్డి, రాష్ట్ర ట్రస్మ అసోసియేట్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజలందరూ తమ ఓటు హక్కును

# నిర్భయంగా వినియోగించుకోవాలి

### -మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి



**రామకృష్ణాపూర్ ,నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**
రామగుండం పోలీస్ కమిషనర్, రెమా రాజేశ్వరి ఐపీఎస్, డిఐపి ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి రామ్ నాథ్ కెకన్, ఆదేశాల మేరకు, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి సదయ్య ఆధ్వర్యంలో, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారము ఉదయము అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా, ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా ఆర్కే-4 గడ్డ, అబ్రహంనగర్, అంబేద్కర్ నగర్, రాజీవ్ చౌక్, భగత్సింగ్ నగర్, గంగా కాలనీ, షిర్కే క్వార్టర్స్, సూపర్ బజార్ జార?ండ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల



ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు, తమ ఓటు హక్కు ను వినియోగించుకొని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ , తాన్సాజీ మందమర్రి ఎస్సై చంద్రకుమార్,హరిశేఖర్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పౌర సమాజ హక్కుల రక్షణకై భారత రాజ్యాంగం

### -అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముల్కల్ల రాందాస్

### -ఘనంగా రాజ్యాంగ దివస్

**లక్షట్ పేట. సూర్య మేజర్ న్యూస్**
సమాజంలోని వివిధ రకాల పౌరుల హక్కులను రక్షించడం కోసమే రాజ్యాంగం రాయబడిందని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముల్కల్ల రామదాసు పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో. పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో రాజ్యాంగ దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగం మోనోపోలి నుండి రక్షిస్తూ డెమోక్రసీ విధానంలో పనిచేస్తుందన్నారు. కానీ నేటిపాలకులు సక్రమంగా అమలు చేయడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, మండల నాయకులుభైరం రవి, లింగంపల్లి వెంకటేష్, ఆకనపల్లి శిల్పతి, దిలీప్, పట్టణ నాయకులు తొగరి రాజు, అల్లంపల్లి రమేష్, గుత్తికొండ శ్రీధర్, సుంచు రమేష్, కల్లేపల్లి విక్రమ్, దర్శనాల నవీన్, లింగంపల్లి సుధాకర్, మామిడి సందీప్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి.ఎన్నికల పరిశీలకులు




**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్:**

శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు-2023 నేపథ్యంలో ఈ నెల 30న ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా, సజ్జన్ ఆర్, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు అశోక్కుమార్ సత్తార్, పవన్ సి. ఎస్., పోలీసు పరిశీలకులు ఆర్.ఇలంగో, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో 003-బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, 004-మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములు, 002- చెన్నూర్ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు లతో కలిసి నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పోలింగ్ రోజున పట్టణ ప్రాంతాలలో 100 శాతం, గ్రామీణ ప్రాంతాలలో 60 శాతం వెబ్ కాస్టింగ్ జరుగుతుందని, సంబంధిత ఏర్పాట్లను పోలింగ్ ముందు రోజు పరిశీలించుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని వాలంటీర్లు, మల్టీపర్పస్ వర్కర్లను తీసుకోవాలని, ఎన్.ఎస్.ఎస్. వారిని వాలంటీర్లుగా తీసుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను, 80సం.ఎల వయస్సు పైబడిన వయోవృద్ధులను పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి, తిరిగి వారి నివాసాలకు చేర్చేందుకు ఒక ఆటో ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి ముందే పోలింగ్ సామాగ్రిని పూర్తి స్థాయిలో పరీక్షించుకోవాలని, ప్రతి సెక్టార్ అధికారి వాహనంలో జి.పి.ఎస్. ఏర్పాటు చేసి ఉండాలని, ప్రతి సెక్టార్ అధికారి పరిధిలో అదనంగా 2 వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని, వాహనానికి ముందు, వెనుక సెక్టార్ అధికారి వాహనం అని వ్రాసి ఉండాలని తెలిపారు. సెక్టార్ అధికారులకు సంబంధించి భారత ఎన్నికల సంఘం చెల్లిస్తు వచ్చిందని, ఇది ప్రతి సెక్టార్ అధికారి వద్ద ఉండాలని, ప్రిసైడింగ్ అధికారులకు జారీ చేసిన ఈ.వి.ఎం. ప్రోటోకాల్ ప్రతి ప్రిసైడింగ్ అధికారి వద్ద ఉండాలని, అధికారులు, సిబ్బందిని తరలించేందుకు ఏర్పాటు చేసిన వాహనాలు, వాటి రూట్మ్యాప్ అన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. వాహనాలు, వివిధ విభాగాల సిబ్బంది, వైద్య సిబ్బంది, వాలంటీర్లకు సంబంధించి కార్యాచరణ రూపొందించి తదనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ప్రణాళిక, రూట్ మ్యాప్, లేబులింగ్, జి.పి.ఎస్. ఇతరత్రా ప్రక్రియ పూర్తి చేయాలని, అన్ని అంచెలలో పర్యవేక్షణ కమిటీలు పనితీరును పరిశీలిస్తాయని తెలిపారు. కమెన్స్మెంట్ ఆఫ్ పోల్, మాక్ పోల్, ఈ. వి. ఎం.ల భర్తీ ఇతరత్రా కార్యక్రమాల కొరకు ఒక అధికారి ఉ టారని, వీటిని పర్యవేక్షిస్తూ నియోజకవర్గానికి ఒక పర్యవేక్షకుడు ఉంటారని తెలిపారు. పోలింగ్ సమయంలో జరుగుతున్న అంశాలపై ఎప్పటికప్పుడు నివేదిక రూపొందించి అందించాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, 48 గంటల ప్రచార నిషేధిత సమయంలో పోలింగ్ కేంద్రాల సమీపంలో ఎలాంటి ప్రచారాలు నిర్వహించకూడదని, అదే విధంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎక్కడా ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. కమ్యూనిటీ హాల్స్, ఫంక్షన్హాల్స్, అతిథి గృహాలు, ఇతరత్రా ప్రాంతాలలో ఓటర్లను ప్రలోభ పెట్టే కార్యక్రమాల నిర్వహణపై పోలీసు అధికారులు సంబంధిత అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని, ఆఖరి 72 గం?లలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన ఇతర అన్ని ప్రత్యేక బృందాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెకోపోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని, తనిఖీ ప్రక్రియను ఖచ్చితంగా వీడియో చిత్రీకరించాలని, అధిక మొత్తంలో నగదు తరలింపు, బదిలీలపై దృష్టి సారించాలని తెలిపారు. అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్, ఇతరులకు ఒక్కొక్క వాహనాన్ని అనుమతించడం జరుగుతుందని, ఒక్క వాహనంలో 5 మందికి మాత్రమే అనుమతి ఉంటుందని, అభ్యర్థికి సంబంధించి వాహనాలు తప్పనిసరిగా అభ్యర్థి మాత్రమే వినియోగించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని, 200 మీటర్ల దాటిన తరువాత ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసుకోవచ్చని, ఒక అభ్యర్థికి సంబంధించి ఇద్దరు మాత్రమే ఉ ండాలని, ఓటర్లకు అందించే ఓటరు సమాచార స్లిప్పులపై పార్టీలకు సంబంధించి ఎలాంటి గుర్తులు, వివరాలు ఉండకూడదని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చర్యలు తీసుకోవాలని తెలిపారు. 72 గం?ల వ్యవధిలో ప్రలోభ పెట్టే అంశాలకు సంబంధించి ఏవైనా లభించినట్లయితే ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయాలని, పోలీసు శాఖ, ఖర్చుల విభాగం అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సి.ఎం.పి.ఎఫ్. సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలీసు, సి.ఎం.పి.ఎఫ్., ఎన్నికల అధికారుల సమన్వయం కొరకు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఖర్చులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని, అంతర్ జిల్లా, అంతర్రాష్ట్ర సరిహద్దులలోని చెకోపోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, 24/7 విధులు నిర్వహించాలని, ఏవైనా నిబంధనలకు విరుద్ధంగా లభించినట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పంచనామా నిర్వహించి, సీజ్ చేయాలని, వీడియోగ్రఫీ చేయాలని, ఈ.వి.ఎం. తరలింపులో సి. ఎం.పి.ఎఫ్. సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని 3 శాసనసభ నియోజకవర్గాలకు ఏర్పాటు చేసిన 3 రిసెప్షన్ కేంద్రాల వద్ద అందరు ఉండేలా




సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ.వి.ఎం. స్ట్రాంగ్ రూమ్లు, పోలింగ్ కేంద్రాలలో నిరంతరంగా విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, పోలీసు అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంచిర్యాల జిల్లాకు అమిత్ షా రాక

### - మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్

**ఆదిలాబాదు, బ్యూరో,**

**నవంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మంచిర్యాల జిల్లా కేంద్రానికి రానున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే రోడ్డు షోలో అమిత్ షా పాల్గొననున్నారని తెలియజేశారు. ఈ నెల 27 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే సభకు హాజరు కానున్నారని అన్నారు. ఈ రోడ్ షో జిల్లా కేంద్రంలోని శ్రీనివాస టాకీస్ వద్ద ప్రారంభమై ముకరాం చౌరస్తా, అర్చన టెక్ చౌరస్తా నుండి వెంకటేశ్వర టాకీస్ వద్ద పూర్తి అవుతుందన్నారు.

## ఏసిపి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు



**బెల్లంపల్లి నవంబర్ 26 సూర్య మేజర్ న్యూస్.**

రామగుండం పోలీస్ కమిషనర్, రెమా రాజేశ్వరి, డి ఐ జి. ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి రామ్ నాథ్ కెకన్, ఆదేశాల మేరకు, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి సదయ్య ఆధ్వర్యంలో, కన్నె పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరాపూర్ గ్రామం నందు అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా, ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా సిఆర్పిఎఫ్. బలగాలతో తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి సదయ్య మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా. వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు, తమ ఓటు హక్కు ను వినియోగించుకుని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు సి ఐ శ్రీనివాస్ రావు, తాండూరు ఎస్ఐ రాజశేఖర్, మాదారం ఎస్ఐ అశోక్, భీమిని ఎస్ఐ ప్రశాంత్ తో పాటు సర్కిల్ పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గడ్డం వివేక్ ను గెలిపించాలని సిపిఐ పార్టీ ప్రచారం

**రామకృష్ణాపూర్, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ సమితి అధ్వర్యంలో ఆదివారం సీపీఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వివేక్ వెంకట స్వామి చేతి గుర్తుకు ఓట్ వేసి బారి మెజార్టీ తో గెలిపించాలని సిపిఐ పార్టీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీత రామయ్య సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీ పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా సమితి సభ్యులుసంపత్,పౌల్ కమలమ్మ, వెంకటస్వామి, సాంబయ్య,సత్యనారాయణ సీపీఐ పార్టీ నాయకులు రమేష్,గోపి, రవి,మనెమ్మ, మొండి, ఎండీ హుస్సేన్,రవి,రాయమల్లు, సంకే లక్ష్మణ్, శ్రీను, రాజు,ప్రభాకర్, రాజన్న, మహిళ నాయకురాలు మాజీ ఎంపీటీసీ రేణుక, భ్యాగలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.